SALTOC Project
Title: Āndhrasacitra vārapatrika
Imprint: Vijayawada: S. Nageswara Rao at the Andhra Patrika press
OCLC: 6664526
Volume 71, number 3 (Oct 7, 1977)
TOC Supplied by: University of Texas Libraries

ఆంధ్రసచిత్రవారపత్రిక



7-10-77
75 పైసలు

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938–1972]
శుక్రవారం : 7–10–'77
పింగళనామ సం. భాద్రపద బ. దశమి
సంపుటము 71 సంచిక 3
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
★
పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

## విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ
నటి శ్రీప్రియ
(ఫొటో : రాధిక)

కథలు :
రంగుటద్దాలు ... 9
తృప్తి ... 39
ట ... 42

సీరియల్ కథలు :
శాంతిశిబిరం ... 14
రాగబంధం ... 20

వ్యాసాలు శీర్షికలు :
ఉత్తరాలు— 4, విహాభావేని త్రివేంగ ఉన్నాంచేసిన శ్రీమతి గాంధీ - 6, లోకం పోకడ – 7, తాజా కాలం—8, జి. వి. జి. పేజీ-25, సినిమా 26, ప్రశ్నావళి 34, వంటలు — 36, ధర్మపథం - 40, పాఠకుని డైరీ, హైదరాబాద్ నోట్ బుక్ - 47, వారఫలం-50.



# ఉత్తరాలు

## అట్టమీద బొమ్మ

23—9—77 విఘ్నేశ్వరుని ముఖచిత్రంతో వెలువడిన పవిత్ర వారపత్రిక సంచికలో వెలువడిన లేఖలంతోపాటు మరియు ఏమిటి అంటే ఏమి చెప్పను కథలు మా మనసులను ఆకట్టుకున్నవి. యార్లగడ్డ సరోజినీదేవిగారి రాగబంధం సీరియల్ ప్రచురించినందుకు ధన్యవాదాలు.

మాచినవేణి రాంచెంద్రం, పట్టి, గట్టి, పర్తి (కరీంనగర్)

• • •

సిద్ధివినాయకుని ముఖచిత్రంతో ఈవారం పత్రిక మనోహరంగా వున్నది. వినాయకచవితి ప్రత్యేక సంచికగా ఈవారం శీర్షికలు పెద్దిటిగా వున్నాయి. వినాయకుని గూర్చిన వ్యాసం ఫోటోలు ఎంతో బాగున్నాయి. హాస్యనటుల హాస్యాలు కడుపుబ్బ నవ్వించాయి. ఈవారం సంచికలో మరో ప్రత్యేకం పత్రిక జన్మదినసంచికకావటం. ఈ వారమే ప్రారంభమయిన రాగబంధం సీరియల్ మొదట్లోనే ఎన్నో ఆకట్టుకుంది. ఎనిమిదవ దశాబ్దంలోకి అడుగుపెట్టిన ఆంధ్రపత్రికకు నా అభినందనలు. సాహితీసేవలో అగ్రగణ్యంఅనదగు పత్రిక మరింత అభివృద్ధిలోకి రావాలని ఆశిస్తున్నాను.

మండలపు రోశయ్య, (బండ్లవారిపాలెం)

## కోవాబిళ్ల

వినాయకచవితి సంచిక వినాయకుని ముఖచిత్రంతో ఎంతో ఆకర్షణీయంగా చూడముచ్చటగా యుంది. కోవాబిళ్ళ నోట్లోవేస్తే ఎలాకరిగిపోతుందో అలాగే వినాయక సంచికకూడ మా చేతుల్లోనుంచి కరిగిపోతూంది. కథలో లేఖలంతోపాటు కథలో పాత్రలు ఎంతోబాగా మలిచారు రచయిత.

శాంతిశిబిరం సీరియల్ ఎంతో ఉత్సాహంగా ముందుకు సాగిపోతూంది. మాధవిజీవితం ముందు ముందు ఎలా పరిణమిస్తుందో భవిష్యత్తులో జరుగబోవు కథల పరిణామాలు ఎలా ఉంటాయో కథ చదవటానికి సీరియల్ ఎంతో ఉత్సాహంగా చదవటానికి మాకెంతో కుతూహలంగా ఉంది. ఇటువంటి సీరియల్స్ అందిస్తున్న మీ పత్రికకు మా హృదయపూర్వక అభినందనములు.

ఈ పత్రికలో వినాయకునితో సినిమా హాస్యనటుల సంభాషణ ఎంతో చూడముచ్చటగా ఉంది వినాయకునిపై హాస్య కార్టూన్లు మమ్మల్ని కడుపుబ్బ నవ్వించినాయి.

గత మూడువారాల నుంచి తాజాకాలమ్ పిరాటీ గారు పాఠకులకు ఎంతో మంచి వార్తలు అందిస్తున్నారు. ఇలాగే భవిష్యత్తులో కూడ మంచి శీర్షికలు అందించాలని కోరుకుంటున్నాము.

— చంద్రభారతి (అనంతపురం)

## సామాన్యుని సణుగుడు

23—9—77 సంచికలోని శ్రీ పిరాటీగారి సామాన్యుని సణుగుడు చదివాక ఈలేఖ వ్రాయాలనిపించినది.

తమిళులు కనుక అడ్డురాకపోతే ఈపాటి హిందీని జనతాప్రభుత్వం వారు బలవంతంగా దక్షిణాదిపై రుద్దివుండేవారు. జనసంఖ్యలో తమిళులు మన తెలుగువారికన్నా తక్కువైన కాని వారు తమ సంస్కృతిని మరియు రాజకీయంగా తమ ప్రత్యేకత నిలుపుకోవటంలో మనకన్నా అధిక్యత... మద్రాసు నగరంపై ఆంగ్లేయుల ప్రభావంఎక్కువ అందువల్ల ఈ నగరంలో కొన్నిరోడ్లకు మరియు స్థలాలకున్న ఇంగ్లీషు పేర్లకు తమిళపేర్లు పెట్టారు. గత డి.ఎం.కె. ప్రభుత్వంవల్లనేమి లేక వారికున్న స్వభాష అభిమానం వల్లనేమి మద్రాసు పేరు చెన్నైగా మరియు మౌంటురోడ్డు అన్నా శాలైగా మారిపోయింది.

మనం ఎంతో ఖర్చుతో ప్రపంచ తెలుగుమహాసభలు జరుపుకున్నాం కాని హైద్రాబాద్‌ను భాగ్యనగరంగా మార్చలేకపోయాం. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర రోడ్డురవాణా సంస్థలో భాగమైన రాజధాని సిటీ బస్సుల్లో ఆగేబడ్ బోర్డులు మార్చలేకపోయాం. పైగా రాజధానిలో తెలుగుమాట్లాడే వారు రెండవపౌరుడుగా గుర్తింపబడుతున్నారు. కొత్తతెలుగు సినిమాలు థియేటర్లు ఖాళీలు లేక ఉదయం ఆటలుగా విడుదల చేస్తున్నారు, రాజవంశ హిందీ చిత్రాల తాకిడివల్ల.

లతామంగేష్కర్ తండ్రి దీనానాథ్ మంగేష్కర్ పేరిట రాజధానినగరంలోని ఒకరోడ్డుకు నామకరణం చేయాలని మనమంత్రివర్యులు ఆలోచిస్తున్నారే కాని మన అమరగాయకుడు ఘంటసాల పేరిట చేద్దామని ఆలోచన రాలేదేమో మన పరోపకారులకు. ఈమధ్య రాష్ట్రసమాచారశాఖ పదవిని స్వీకరించిన మంత్రివర్యుడు త్వరలో రాజధానినగరంలో ప్రారంభింపబోయే దూరదర్శనంలో ఉర్దూ కార్యక్రమాలు కూడా ప్రారంభించాలని కేంద్రప్రభుత్వాన్ని, ప్రార్థించటానికి ఢిల్లీ వెడుతున్నారట. బహుశ ఈ పొరుగింటిపుల్లకూర ప్రియులవల్లనేమో, కట్టబ్రహ్మన్న, త్యాగరాజులు — కట్టబొమ్మన్, త్యాగరాజన్‌లుగా మారిపోయారు.

భారతదేశానికి రాజభాషగా వాడవలసింది హిందీ కాదు తెలుగు. ఎందుకంటే తెలుగుభాషలో గల మాధుర్యం మరియు గొప్పతనం మరే ఇతర భారతీయభాషకు లేదని 1970 సం. మే నెలలో దిహిందూ దినపత్రికలో ఒక విదేశీయుడు వ్రాసినాడు. ఒక విదేశీయునికివున్న తెలుగుభాషాభిమానం మన రాజకీయనాయకులకు లేకపోవటం అత్యంత శోచనీయం.

ఏమున్నది? తెలుగు రాజకీయనాయకులను
చూచిన గర్వకారణం?
కలదు, కలదు చుట్టు
తిరిగితను పదవులను నిలబెట్టుకోవటంలో.

మల్లెల విజయకుమార్, (పెనమలూరు)